ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 53 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 5 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



2027 మార్చి 1 నుంచి

## జనాభా లెక్కల సేకరణ

**రెండు దశల్లో కులగణన, కేంద్ర కేబినెట్ నిర్ణయం**

**న్యూఢిల్లీ, జూన్ 5 (ప్రభాత ఉదయం)**

గత కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న జనగణనకు ఎట్టకేలకు మోక్షం లభించింది. దేశవ్యాప్తంగా జనగణనతోపాటు కులగణనను కూడా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కులగణనను మొత్తం రెండు దశల్లో నిర్వహించాలని చూస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం.. తొలి దశను వచ్చే ఏడాది ప్రారంభించనుంది. నిజానికి జనగణన 2021లోనే జరగాల్సి ఉండగా.. అప్పుడు కరోనా మహమ్మారి కారణంగా వాయిదా వేశారు. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి ఈ కులగణనతోపాటు జనగణనలను పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా ..మిగతా 2లో

ఆర్సీబీ విజయోత్సవంలో

# పెను విషాదం



**తొక్కిసలాటలో 11 మంది దుర్మరణం**

**బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద ఘటన**

**ప్రమాదంలో సుమారు 50 మందికి తీవ్ర గాయాలు**

**ఆర్సీబీ జట్టు విజయోత్సవ వేడుకల్లో అపశృతి**

**ఇంత భారీ స్థాయిలో వస్తారని ఊహించలేదు**

**కర్నాటక సీఎం సిద్ధరామయ్య**

**కాంగ్రెస్ నిర్వహణ వైఫల్యమే కారణం: బీజేపీ**

**బెంగళూరు, జూన్ 4 (ప్రభాత ఉదయం):**

పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ స్థాయిలో క్రికెట్ ..మిగతా 2లో



కేసీఆర్ ఏం తప్పు చేశారని

## నోటీసులు

**రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్కు నోటీసులు**

**ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్, జూన్ 4 (ప్రభాత ఉదయం):**

రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని.. మండిపడ్డారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ ..మిగతా 2లో

నాలుగు సంవత్సరాల్లో

## 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

**మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి** 2





## నేడు కేబినెట్ మీటింగ్

**ఆ కీలక అంశాలపై చర్చ**

**సీఎం అధ్యక్షతన భేటీ**

**పలు కీలక అంశాలపై చర్చించనున్న మంత్రులు**

**యువవికాసం లబ్ధిదారుల ఎంపికపై చర్చ**

**రైతు భరోసాపై సమీక్షించనున్న కేబినెట్**

**హైదరాబాద్, జూన్ 4 (ప్రభాత ఉదయం)**

పలు కీలక అంశాలపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, ..మిగతా 2లో

ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటన.. ఫుడ్ పాయిజనింగ్పై

## విచారణకు ఆదేశం



**హైదరాబాద్, జూన్ 4 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు-చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు- చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడించారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు- అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తికరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు- మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ..మిగతా 2లో

## బెంగళూరు ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి



**మృతుల కుటుంబాలకు 2 లక్షల చొప్పున పరిహారం**

**న్యూఢిల్లీ, జూన్ 4 (ప్రభాత ఉదయం)**

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైనదని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. దీంతోపాటు- మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ..మిగతా 2లో

రాహుల్ వ్యాఖ్యలపై

## రాజకీయ దుమారం



**బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం**

**న్యూఢిల్లీ, జూన్ 4 (ప్రభాత ఉదయం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'నరేందర్, సరెండర్' అంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి తెర లేపాయి. దీనిపై బుధవారం కాంగ్రెస్, బీజేపీ మధ్య ..మిగతా 2లో

పాక్కు ఇచ్చే రుణాలన్నీ

## ఆర్మీ చేతిలోకే

**ఏడీబీ ఎదుట భారత్ అభ్యంతరాల చిట్టా!**




**న్యూఢిల్లీ, జూన్ 4 (ప్రభాత ఉదయం)**

పాకిస్థాన్కు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ఆర్థిక సాయం అందిస్తుండటాన్ని భారత్ మరోసారి తీవ్రంగా వ్యతిరేకించింది. ఏడీబీ నుంచి రుణంగా ..మిగతా 2లో

అణు ఒప్పందంపై

## అమెరికా తొలి ప్రతిపాదన



**విమర్శించిన ఇరాన్**

**న్యూఢిల్లీ, జూన్ 4 (ప్రభాత ఉదయం)**

ఇరాన్తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఒమన్ రాజధాని మస్కట్లో జరిగిన పరోక్ష సమావేశంలో చర్చలు కొనసాగించాలని రెండు దేశాలు ..మిగతా 2లో

# కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చున్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ-ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ-ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.




తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్లు తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీ-ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు.

ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీ-సులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బకనచర్ల ప్రాజెక్టు విషయాని-కై-నా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు- రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## నేడు కేబినెట్ మీటింగ్

మొదటి పేజీ తరువాయి...

వానాకాలం సాగు తదితర అంశాలపై కేబినెట్ చర్చించనుంది. రాజీవ్ యువ వికాసం పథకంలో ఐదు లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం భావించగా, అంచనాలకు మించి సుమారు పదహారున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయి. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు కేటగిరి లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవాన ప్రారంభించాలని భావించినప్పటిక గందరగోళం తలెత్తే అవకాశం ఉన్నందున వాయిదా వేశారు. మరికొంతమందికి లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకునే అంశంపై చర్చించే అవకాశం ఉంది. రైతు భరోసాపై క్లారిటీ : ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నియోజకవర్గానికి 3,500 ఇల్లు మొదటి విడతలో ఇచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే సుమారు రెండున్నర లక్షల మంది మంజూరు పత్రాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక, ఇటుక, స్టీలు ఇతర నిర్మాణ సామాగ్రిని అందుబాటులో చౌక ధరలకు అందించే అంశంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏలు, ఇతర అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వానకాలం సాగు సన్నద్ధత, రైతు భరోసాపై చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో హ్యామ్ పద్ధతిలో రోడ్ల నిర్మాణంపై చర్చించే అవకాశం ఉంది.

## బెంగళూరు ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి...

రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు. బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ వేడుకల్లో జరిగిన తొక్కిసలాట భయానక దృశ్యాల్ని మిగిల్చింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ విషాదకర ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా స్పందించారు. ఈ వేడుకలకు మేము ఊహించలేని విధంగా జనాలు వచ్చారని సీఎం అన్నారు. స్టేడియం సామర్థం 35,000 మంది కాగా, అనూహ్యంగా రెండు నుంచి మూడు లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు.

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటన.. ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం

మొదటి పేజీ తరువాయి...

ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిం చామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు- 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## అణు ఒప్పందంపై అమెరికా తొలి ప్రతిపాదన

మొదటి పేజీ తరువాయి...

నిర్ణయించుకున్నాయి. దాంతో ఈ విషయంలో తొలి అడుగు పడింది. అయితే అణుఒప్పందానికి సంబంధించి అమెరికా నుంచి వచ్చిన తొలి ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ విమర్శలు చేశారు. యూఎస్ ప్రతిపాదన తమ చర్యలకు పూర్తి వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించారు. దేశంలో 100 న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లు ఉన్నా దేశం సుసంపన్నం కాకుంటే అవి ఉపయోగపడవని, మళ్లీ నిధుల కోసం అమెరికా ముందు చేయిచాచాల్సి వస్తుందని అన్నారు. అయితే అమెరికాతో అణు ఒప్పందాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు మాత్రం ఖమేనీ పేర్కొనలేదు. అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ యూఎస్ ప్రతిపాదన గురించి మాత్రం ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. అయితే ఆక్సియోస్ అనే వార్తా వెబ్‌సైట్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇరాన్ తన చుట్టు పక్కల దేశాలతో కలిసి యురేనియం శుద్ధి కోసం ఒక కన్సార్టియంను ఏర్పాటు చేయాలని అమెరికా ప్రతిపాదించింది. కానీ దీనివల్ల టెహ్రాన్‌కు ఎంత నష్టం వాటిల్లుతుందనే విషయం తెలియాల్సి ఉంది. అయితే ఇరుదేశాల మధ్య ఒప్పందం విఫలమైతే ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఇరాన్ ఆర్థికవ్యవస్థ మరింత పతనమయ్యే అవకాశం ఉంది. మరోవైపు మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు కొద్దికాలంగా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మరోసారి అణుఒప్పందం కుదుర్చుకోవడానికి ట్రంప్ సంసిద్ధత వ్యక్తంచేశారు. దీనిపై ఇటీవల ఒమన్‌లో ఉన్నతస్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చలు నిర్మాణాత్మకంగా జరిగి ఫలవంతం అయ్యాయని చర్చల్లో పాల్గొన్న అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ పేర్కొన్నారు. న్యూక్లియర్ డీల్ కుదరకపోతే సైనిక చర్యలకు దిగుతామంటూ ట్రంప్ హెచ్చరికలు కూడా చేశారు. ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు చేయడానికి ఇజ్రాయెల్ కూడా ఎదురుచూస్తోందని అన్నారు. ఇరాన్‌తో గతంలో అణుఒప్పందం చేసుకున్న అమెరికా.. 2018లో ట్రంప్ హయాంలోనే దాని నుంచి వైదొలిగింది.

## రాహుల్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం

మొదటి పేజీ తరువాయి...

వాగ్యుద్ధం నడిచింది. మంగళవారం భోపాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో రాహుల్ ప్రసంగించారు. భారత్-పాకిస్థాన్ సైనిక ఘర్షణ సమయంలో ట్రంప్ పిలుపు తర్వాత మోదీ లొంగిపోయారని ఆయన ఆరోపించారు. "ట్రంప్ ఫోన్ చేసి, మోదీజీ మీరేం చేస్తున్నారు? నరేందర్ లొంగిపోండి అని అన్నారు. ఆ మాటలనే ప్రధాని మోదీ పాటించారు. గత చరిత్రలోనూ ఇలాంటి ఉదాహరణలు ఉన్నాయి. ఇది బీజేపీ -ఆర్‌ఎస్‌ఎస్‌ల లక్షణం. వాళ్లు ఎల్లప్పుడూ తలవంచుకొని లొంగిపోతారు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్ ద్వారా భారత సాయుధ దళాలను రాహుల్ అవమానించారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చిన్నబుచ్చేలా ఆయన మాటలు ఉన్నాయన్నారు.

## పాక్‌కు ఇచ్చే రుణాలన్నీ ఆర్మీ చేతిలోకే

మొదటి పేజీ తరువాయి...

పొందే నిధులను పాక్ దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఆరోపించింది. ఆ నిధులతో పాకిస్థాన్ సైనిక వ్యయాలు చేసే ముప్పు ఉందని భారత్ పేర్కొంది. దేశంలో ఆర్థిక సంస్కరణలు చేస్తామని గతంలో ఏడీబీకి ఇచ్చిన హామీలను పాక్ ఎంతమేరకు నెరవేర్చిందని నిలదీసింది. ఈమేరకు పాక్‌పై తమకు ఉన్న ఆందోళనలను ఏడీబీ ఉన్నతాధికారులకు తెలియజేశామని భారత అధికార వర్గాలు వెల్లడించాయి. పాక్‌కు రుణాలపై భారత్ వ్యక్తం చేసిన ఈ ఆందోళనలపై ఇప్పటి వరకైతే ఏడీబీ స్పందించలేదు.



2027 మార్చి 1 నుంచి

## జనాభా లెక్కల సేకరణ

మొదటి పేజీ తరువాయి...

పెట్టుకుంది. తాజాగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రతీ 10 ఏళ్లకోసారి జరిగే జనగణన.. 2021 నుంచి వివిధ కారణాల వల్ల వాయిదా పడుతూనే వస్తోంది. ఇప్పుడు అప్పుడు అంటూ కేంద్ర ప్రభుత్వం వాయిదా వేస్తోంది. తాజా కేంద్ర కేబినెట్ భేటీలో జనగణనకు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా కులగణనను రెండు దశల్లో చేపట్టాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది అక్టోబర్ 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా తొలి దశ కులగణన చేపట్టడానికి ప్లాన్ చేస్తుండగా.. 2027 మార్చి 1వ తేదీ నుంచి రెండో దశ కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వ వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి.

అయితే వాస్తవానికి 2020 ఏప్రిల్లో జాతీయ జనాభా గణన ప్రారంభం కావాల్సి ఉండగా.. అప్పుడే దేశంలో కరోనా మహమ్మారి వెలుగు చూడటంతో వాయిదా పడింది. ఒకవేళ కొవిడ్ వైరస్ వ్యాప్తి లేక అప్పుడే ఈ జనగణన చేసి ఉంటే.. తుది నివేదిక 2021 నాటికి వెలువడేది. ఇక తొలి దశలో భాగంగా 2026 అక్టోబర్ 1వ తేదీ నుంచి ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కులగణన, జనగణన చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

రెండో దశ 2027 మార్చి 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా మిగిలిన ప్రాంతాల్లో కులగణనతో పాటు జనగణనను నిర్వహించనున్నారు. ఈ కులగణన, జనగణన ప్రక్రియకు సంబంధించిన అధికారిక గెజిట్‌ను జూన్ 16వ తేదీన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ జనగణన, కులగణనలో పురుషులు, మహిళలను లెక్కించనున్నారు. ఇందులో భాగంగానే కులం, ఉపకులాలను లెక్కించి జాబితాను తయారు చేయనున్నారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో ఈ జనాభా లెక్కలను నిర్వహించనున్నారు.

ఈ జనగణన, కుల గణనను పారదర్శక పద్ధతిలో నిర్వహిస్తామని తెలిపారు. అయితే దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గత కొన్నేళ్లుగా.. కాంగ్రెస్ సహా ఇండియా కూటమి పార్టీలతో పాటు పలు ప్రాంతీయ పార్టీలు కూడా డిమాండ్ చేస్తున్నాయి. దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలు కులగణన సర్వేను నిర్వహించాయి.

# ఆర్సీబీ విజయోత్సవంలో పెను విషాదం



మొదటి పేజీ తరువాయి...

అభిమానులు తరలివచ్చారు. పాసులు, టికెట్లు ఉన్న వారినే లోపలకు అనుమతించాల్సి ఉన్నప్పటికీ తమ ఆర్సీబీ హీరోలను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో స్టేడియం ప్రాంగణం ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసిపోయింది. స్టేడియం ప్రాంగణంలో డ్రైనేజ్‌పై తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్లాబుపై అభిమానులు నిలబడడంతో బరువును తట్టుకోలేక స్లాబు కూలిపోయినట్లు ప్రాథమికంగా తెలుస్తున్నదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. హఠాత్తుగా స్లాబు కూలిపోవడంతో ప్రజలు భయకంపితులై అక్కడ నుంచి పరుగులు తీసే క్రమంలో తొక్కిసలాట జరిగినట్లు పేర్కొన్నాయి.

తొక్కిసలాటలో ప్రాణనష్టం జరిగినట్లు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ధ్రువీకరించారు. అయితే ఇతర వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు. ఎందరు మరణించాన్న విషయాన్ని తాను నిర్ధారించలేనని ఆయన ఇండియా టుడే టీవీతో మాట్లాడుతూ చెప్పారు. భద్రతా ఏర్పాట్ల కోసం 1,000 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని డీకే తెలిపారు. తొక్కిసలాట, మరణాల కారణంగా కార్యక్రమాన్ని 10-15 నిమిషాల్లో ముగించి వేశామని ఆయన చెప్పారు. మృతులలో 13 నుంచి 35 ఏళ్ల మధ్య వయసున్న పురుషులు, మహిళలు ఉన్నారు. బౌరింగ్ దవాఖానలో ఆరుగురు మరణించినట్లు ధ్రువీకరించారు. వీరిలో ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. వైదేహి దవాఖానలో నలుగురు, మణిపాల్ దవాఖానలో ఒకరు మరణించినట్లు తెలుస్తోంది.

### కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం: బీజేపీ

చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి, మరణాలు సంభవించడం పట్ల రాష్ట్ర బీజేపీ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రజా సమూహాన్ని నియంత్రించడానికి కాంగ్రెస్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని బీజేపీ ఆరోపించింది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే 11 మంది మరణించగా, అనేక మంది మృత్యువుతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రజలను నియంత్రించే చర్యలు లేవని, కనీస మౌలిక సౌకర్యాలు కల్పించలేదని, దీంతో కల్లోలం ఏర్పడిందని బీజేపీ పేర్కొంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే రీల్స్ షూటింగ్‌లో, క్రికెటర్లతో ఫొటోలు దిగడంలో బీజీగా ఉన్నారని విమర్శించింది.

### హరీశ్‌రావు దిగ్భ్రాంతి

బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన దుర్ఘటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. స్టేడియంలో జరిగిన తొకిసలాట ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది గాయపడటం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని తెలిపారు. ఈ భయానక ఘటన జన సమీకరణ, ప్రజా భద్రతపై సీరియస్ ప్రశ్నలను లేవనెత్తుతున్నదని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు బుధవారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

### బీసీసీఐకి సంబంధం లేదు: సైకియా

బెంగళూరులో నిర్వహించిన ఐపీఎల్ విజయోత్సవ నిర్వాహకులు మరింత మెరుగైన ప్రణాళిక చేసుకుని ఉండాల్సిందని బీసీసీఐ కార్యదర్శి దేవజీత్ సైకియా వ్యాఖ్యానించారు. ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకున్న ఆర్సీబీ జట్టును సత్కరించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీసీఐ పాత్ర ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే భవిష్యత్తులో ఇటువంటి విజయోత్సవాల ఏర్పాటు కోసం మార్గదర్శకాలు రూపొందించే విషయాన్ని బోర్డు పరిశీలిస్తుందని ఆయన చెప్పారు. బెంగళూరులో జరిగిన ఘటనను అత్యంత దురదృష్టకరంగా ఆయన అభివర్ణించారు. నిర్వహణలో కొన్ని లోపాలు ఉన్నాయని తాను భావిస్తున్నట్లు సైకియా చెప్పారు. ఇందులో నుంచి గుణపాఠాలు నేర్చుకోవాలని ఆయన తెలిపారు.

# వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ కుల సంఘాల నాయకుడు వేముల వెంకటేష్ గుండె పోటుతో మృతి

**వెంకటేష్ భౌతికకాయాన్ని దర్శించి నివాళులర్పించిన బీసీ నేతలు ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ యేసు రత్నం**

**వేముల వెంకటేష్ మరణం బడుగులకు తీరని లోటు**

**వెంకటేష్ మరణంతో వడ్డెర జాతి పెద్దదిక్కు కోల్పోయింది**

బుద్వేల్, జూన్ 4(ప్రభాత ఉదయం) : బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు, కిస్మత్ పూర్ వాస్తవ్యులు వేముల వెంకటేష్ మంగళవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మరణం చెందడం పట్ల రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు వెంకటేష్ భౌతిక కాయం పై పూలమాలలేసి నివాళులర్పించారు వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులుగా పనిచేస్తున్న వేముల వెంకటేష్ రాజేందర్ నగర్ లోని కిస్మత్పూర్ లో నివాసం ఉంటున్నారు . గత రాత్రి ఆకస్మికంగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు దగ్గరలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు కానీ చికిత్స పొందుతూనే వెంకటేష్ తుది శ్వాస విడిచారు విషయం తెలుసుకున్న రాష్ట్రంలోని బీసీ నేతలు వడ్డెర సంఘం నాయకులు వివిధ కుల సంఘాల నేతలు, స్థానికులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి తరలివచ్చి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గత రెండున్నర దశాబ్దాలుగా వడ్డెర జాతి హక్కుల కోసం బీసీ కుల సంఘాల సంక్షేమం కోసం వేముల వెంకటేష్ నిర్విరాముల పోరాడాలని అనేక క్రియాశీలక ఉద్యమాలు పాలుపంచుకున్నారని అలాంటి నేత మరణించడం బీసీ ఉద్యమాలకే కాకుండా వడ్డెర జాతికి చాలా తీరని లోటని వారు అన్నారు జాతి కోసం వెంకటేష్ చేసిన సేవ చిరస్మరణీయమని ఇలాంటి ఉద్యమకారున్ని బీసీలు మరియు వడ్డెరలు కోల్పోవడం తమ జాతికి పెద్దదిక్కు కోల్పోవడం భావిస్తున్నామన్నారు ఈ సందర్భంగా వెంకటేష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారికి భగవంతుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కృష్ణయ్య శ్రీనివాస్ గౌడ్ ప్రార్థించారు నివాళులర్పించిన వారిలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కన్వీనర్ పాల్గొని బాలరాజు గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి తారకేశ్వరి బిక్షపతి రావులకు నరేష్ జాజుల లింగం వేముల రామకృష్ణ తదితరులు ఉన్నారు ఎమ్మెల్సీ యేసు రత్నం తో పాటు మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి తదితరులు... వేముల వెంకటేష్ మరణ వార్త గురించి తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన శాసనమండలి సభ్యులు ఏసురత్నం , మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి , నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ నాయి, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ , బీజేపీ రాష్ట్ర నాయకుడు టి అంజన్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగురింత నరసింహ రెడ్డి , నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎం కొమురయ్య, మాగని కృష్ణ, భిక్షపతి , జి బాబు రావు, జర్నలిస్టు సంఘం నాయకులు అప్పారెడ్డి గూడెం భీమయ్య తో పాటు పెద్ద సంఖ్యలో రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల ప్రతినిధులు వేముల వెంకటేశం మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



వేముల వెంకటేష్ భౌతిక కాయం పై పుష్ప గుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటిస్తున్న రాజ్య సభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య, బీసీ ఉద్యమ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ నాయి తదితరులు



వేముల వెంకటేష్ భౌతిక కాయం వద్ద నివాళులు అర్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ యేసు రత్నం, వడ్డెర సంఘం నాయకులు లక్ష్మీ కాంతయ్య, ఏడు కొండలు, మొగిలి, శివ, మధు, గణేష్ తదితరులు



## కాంగ్రెస్ హయాంలోనే పేదలకు గృహ వసతి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

శంషాబాద్,జూన్04(ప్రభాత ఉదయం) పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో ఎంపీడీఓ మున్ని అధ్యక్షతన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,ల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇండ్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను,ఇళ్ల పట్టాలు అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...గతంలో ప్రతి గ్రామానికి ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని వారు గుర్తు చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరి ఇండ్లు మంజూరు చేయించే బాధ్యత తమదని వారన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నరేందర్,మాజీ జడ్పీటీసీ నిరటి తన్విరాజు,మాజీ ఎంపీటీసీ తొంట అశోక్,చోట శేఖర్,కారుకొండ రమేష్,కోటేష్,బంగారం కుమార్,జూకల్ శ్రీనివాస్ రెడ్డి, రఫీక్, సిద్దేశ్వర్, మహేందర్,ఫాక్ర్,మల్లేష్ యాదవ్, రాకేష్,సంజు, అజిజ్,పాండు, జగదీష్, కిరణ్, వినోద్,శివ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.





కరెంటు షాక్‌తో మృతి చెందిన తిమ్మా రెడ్డి కుటుంబ సభ్యులకు చెక్కు అందచేస్తున్న అధికారులు, నాయకులు

## కరెంటు షాక్‌తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ 4.5 లక్షల బాండ్ అందజేత

బుద్వేల్, జూన్ 4(ప్రభాత ఉదయం) : విద్యుత్ షాక్ తో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రూ. 4.5 లక్షల బాండ్ను అందజేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి... మహబూబ్నగర్ జిల్లా అన్వాడ మండలం, మునిమోడం గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి బ్రదుకుదెరువు కోసం నగరానికి వచ్చి గండిపేట్ మండలం, గంధంగూడ వెంకటేశ్వరనగర్ లో నివాసం ఉండేవారు. 2024 జూన్ 7వ తేదీన కూలి పనికి వెళ్లిన తిమ్మారెడ్డి విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య సుశీల, ఇద్దరు కుమారులు ఉన్నారు. దీంతో ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఆర్థిక సహాయం చేయాలని అప్పట్లో కోరారు. స్పందించిన అదికారులు విద్యుత్శాఖ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. పూర్తి విచారణ జరిగాక మంగళవారం రాజేంద్రనగర్ సబ్ డివిజనల్ కార్యాలయంలో ఏడీఈ సత్యనారాయణ మృతుడు తిమ్మారెడ్డి భార్య సుశీల కు రూ.4.5 లక్షల బాండ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మదుసూదన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో భవనంపై నుంచి పడి ఓ యువకుడు మృతి

బుద్వేల్, జూన్4(ప్రభాత ఉదయం) : మద్యం మత్తులో తాము నివాసం ఉంటున్న మొదటి అం తస్థు నుంచి ప్రమాదవశాత్తు క్రింద పడి ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. శివరాంపల్లికి చెందిన అమిత్ కుమార్ మంగళవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చాడు, మద్యం మత్తులో ఉన్న ఆయన ఒకటవ అంతస్తు పై నుంచి క్రింద పడి తలకు బలమైన గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు అనుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మరణించాడు. కేసును అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



అమిత్ కుమార్

## కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఎప్పుడు ప్రారంభిస్తారు ?

**తోకల శ్రీనివాస్ రెడ్డి**

బుద్వేల్, జూన్ 4(ప్రభాత ఉదయం) : కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం జరిగి రెండు సంవత్సరాలు జరిగినా, అది క్రీడాకారులకు అందుబాటులోకి రాలేదని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బుధవారం జరిగిన గ్రేటర్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మేయర్ దృష్టికి కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమస్యను తీసుకువచ్చారు. 2023 ఎన్నికల సమయంలో స్థానిక శాసనసభ్యుని ఒత్తిడి మేరకు పనులు పూర్తి కాకపోయిన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ సమయంలో తాను వద్దు అని అధికారులు చెప్పిన వినిపించు కోలేదన్నారు. ఎప్పుడు కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువస్తారో చెప్పాలన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఎవరైన కోచ్ ను నియమించారా.. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. 2008లో ప్రారంభమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు నేటికీ పూర్తి కాకపోవడానికి రాజేంద్రనగర్ నియోజకవర్గానికి పట్టిన శని గా బావించాలా అని ప్రశ్నించారు.



గ్రేటర్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**సాధ్యమైనంత త్వరగా......**

దానికి గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ సమాదానమిస్తు సాధ్యమైనంత త్వరగా కాటేదాన్ స్పోర్స్ కాంప్లెక్స్ లో మిగిలిపోయిన పనులు పూర్తి చేయించి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుం టామన్నారు.

**టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి మయం :**


గ్రేటర్ లో టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి మయంగా తయారైందని మైలారేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. అన్ని సర్కిళ్లలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులపై నిఘా పెట్టాలన్నారు. ప్రజలు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల అవినీతిపై విసిగి వేసారిపోయారన్నారు.

**డబ్బులు తీసుకుని బర్త్ సర్టిఫికెట్ ల జారీ :**

నార్సింగ్ లాంటి మున్సిపాలిటీలలో డబ్బులు తీసుకుని ఇతర దేశాల వారికి కూడా బర్త్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. అలాంటి వారిపై నిఘా పెట్టి కఠిన శిక్షలు తీసుకోవాలన్నారు .టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన పర్మిషన్ కాకుండా ఇతర స్థలాల్లో భవనాలు నిర్మించి, ప్లాట్లు విక్రయిస్తున్న పట్టించుకోవడంలేదని ఆలపించారు.

**హర్షం వ్యక్తం చేసిన స్థానిక క్రీడాకారులు**

కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను క్రీడా కారులకు అందుబాటులోకి తీసుకురావాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గ్రేటర్ కౌన్సిల్ లో మాట్లాడటం సంతోషకరమని రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ సమస్యల గురించి మాట్లాడే ఒకే ఒక్కనిగా మైలార్ దేవువల్లి డివిజన్ కార్పొరేటర్ ఉన్నారన్నారు.



విజయ భార్గవి బి శ్రీనివాస్ లను ఆశీర్వదిస్తున్న జి. వేణు గోపాల్, జి. మురలీధర్, జి. శ్రీనివాస్ దంపతులు

## ఘనంగా విజయ భార్గవి బి శ్రీనివాస్ వివాహ వేడుక

బుద్వేల్, జూన్ 4 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ వాస్తవ్యులు పడకంటి వీరమణి బి రమేష్ ల కుమార్తె విజయ భార్గవి వివాహము బుధవారం పీడీపీ చౌరస్తా సమీపంలో పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 245 వద్ద గల ఎం క్యూ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కాకర్లపాటి యాదయ్య బి యాదమ్మ ల కుమారుడు శ్రీనివాస్ తో అంగరంగ వైభవంగా జరిగింది. ఇరుకుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు పెద్ద సంఖ్యలో వివాహ వేడుకలో పాల్గొన్నారు.



విజయ భార్గవి బి శ్రీనివాస్ దంపతులను ఆశీర్వదిస్తున్న బంధువులు, స్నేహితుల కుటుంబ సభ్యులు

## ఘనంగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు



శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న పలుగుచెరువు మహేష్, గంగని అరుణ్ కుమార్, అనుముల జాన్ పాల్ తదితరులు



బుద్వేల్, జూన్ 4 (ప్రభాత ఉదయం) : వికారాబాద్ లో మంగళవారం రాత్రి తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.గడ్డం ప్రసాద్ కుమార్ యువసేన ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి . గడ్డం ప్రసాద్ కుమార్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు గంగని అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున జన్మదిన వేడుక కన్నుల కన్నులపండుగగా అంగరంగవైభవంగా జరిగాయి . పులా మాలతో సత్కరించి భారీ బాణాసంచాలతో వికారాబాద్ లో దద్దరిల్లే విధంగా మెరుగుట్లు గొలిపే వెలుగుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చెసి శుభాకాంక్షలు తెలపడంజరిగింది . గడ్డం ప్రసాద్ కుమార్ ఆయురారోగ్యలతో ప్రజా సేవలో ఇంకా ఎన్నో పదవులు అవరోహిస్తూ పేదలకు సేవ చేయాలనీ తెలుపుతూ శుభాకాంక్షలు తెలపడంజరిగింది . జన్మదిన వేడుకలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేష్ ,అనుముల జాన్ పాల్ ,గూడెపు రాకేష్ ,నరేందర్,రిచర్డ్ ,ధీరజ్ జోయెల్, సాగర్ వనపర్తి జావేద్ భాయ్ శ్రీను నవ యువత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



స్కూల్ యూనిఫాం రెడీ

## స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్‌లు సిద్ధం

బుద్వేల్, జూన్ 4(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మండల పరిధిలోని 46 ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుకు 10,035 స్కూల్ యూనిఫారాలు రాజేంద్రనగర్ అర్బన్ కమ్యూనిటీ డవలప్మెంట్ ఆఫీసర్, ప్రాజెక్టు ఆఫీసర్ ఎ. స్వాతి, కమ్యూనిటీ ఆర్గనైజర్ల ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలలకు అందజేశారు. ప్రతి విద్యార్థికి పాఠశాల తెరిచేనాటికి స్కూల్ యూనిఫామ్ అందజేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ తెలిపారు.

## తాటి ముంజలు ఆరోగ్యానికి మంచివి

బుద్వేల్, జూన్ 4(ప్రభాత ఉదయం,) : తాటి ముంజ పండులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది విటమిన్ సి, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఈ పండు బరువు తగ్గడానికి, చర్మం ఆరోగ్యంగా ఉండటానికి, శరీరానికి చలువ ఇవ్వడానికి, మరియు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.



తాటి ముంజలు

**తాటి ముంజల వల్ల కలిగే ప్రయోజనాలు ,:**

ఇవి బరువు తగ్గడానికి సహాయపడుతుంది: తాటి ముంజల్లో నీరు ఎక్కువగా ఉండటం వల్ల, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. శరీరాన్ని చల్లబరుస్తుంది: తాటి ముంజలు శరీరానికి చలువ ఇస్తాయి మరియు వేడిని తగ్గిస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది: తాటి ముంజలు చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తాయి మరియు చర్మ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. తాటి ముంజల్లో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల, ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది: తాటి ముంజలు మలబద్ధకాన్ని నివారించి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. తాటి ముంజలు రక్తపోటును అదుపులో ఉంచి గుండె ఆరోగ్యానికి సహాయపడతాయి.



దుర్గానగర్ లో తాటి ముంజల విక్రయాలు




| | | | | | |
|---|---|---|---|---|---|
| District Name | Jogulamba-Gadwal | Mandal Name | Maldakal | Panchayat Name | Uligepalle |
| Pension ID | JLBME04945 | SKS ID | PEN022100904919 | UID | ********3618 |
| Beneficiary Name | NADIPI NARSIMULU | Father/Husband Name | SAVARANNA | Type of Pension | O.A.P |
| Age | 60 | Gender | M | Sanctioned Month | Aug,2022 |
| Pensioner Status | Live | Last Released Month | Apr,2025 | Last Released Amount | 2016.00 |




## 44 ఏండ్లకే వృద్ధాప్య పింఛన్ మంజూరు

గద్వాల ప్రతినిధి, జూన్ 4 (ప్రభాత ఉదయం)గత ప్రభుత్వం నిర్వాకం కారణంగా అనర్హులు కూడా ఆసర పథకం కిందా పెన్షల్ లు పొందుతుండటంతో ప్రజాధనం దుర్వినియోగమవుతోంది. గత మూడేండ్లుగా ఓ వ్యక్తి 44 ఏండ్లకే వృద్ధాప్య పింఛన్ పొందుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లితే... మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన సవారన్న రెండవ కుమారుడు నడిపి నర్సిములుకు ఆధార్ కార్డు ప్రకారం జూన్ 2025 నాటికి 44 సంవత్సరాలు వయస్సు కలిగి యున్నాడు. 2022లో మంజూరైన జాబితాలో ఆసర పథకంలో భాగంగా వృధాప్య పింఛను మంజూరుకాగ, నాటి నుంచి 2025 ఏప్రిల్ వరకు వృధాప్య పింఛన్ గ్రామంలో ఉన్న పోస్టాఫీస్ ద్వారా పొందుతున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. నర్సింహుల పేరిట వృద్ధాప్య పింఛను ప్రతి నెల రూ.2016 జమ అవుతోంది. వాస్తవంగా వృధాప్య ఫించన్ పొందాలంటే 57 ఏండ్లు వయస్సు పై బడిన వారు అర్హులు. అంతకన్నా తక్కువ వయస్సు ఉన్న అనర్హులకు పింఛన్ లు అందుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని, అర్హులకు పింఛన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా... నడిపి నర్సిములు వృధాప్య ఫించన్ పొందుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని, క్షేత్ర స్థాయిలో విచారణ చేపడుతామని తెలిపారు. కాగ గత ప్రభుత్వ హయాంలో 2021 లో 57 ఏళ్ల వృద్ధాప్య పింఛన్ల'కు అర్హత గల వారు మీసేవలో దరఖాస్తులు చేసుకోవాలని నోటిఫీకేషన్ విడుదల చేసింది. ఓటర్ గుర్తింపు కార్డు ప్రకారం వయస్సు 56 ఏండ్లు పై బడి ఉన్న వారు వృధాప్య పింఛన్ల కు అర్హులు అని తెలపడంతో ఉలిగేపల్లి గ్రామానికి చెందిన నడిపి నర్సిములు మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవడం జరిగినట్లు తెలుస్తోంది. అప్పట్లో అధికారుల ప్రమేయం లేకుండా వివిధ రకాల పింఛన్ ల కోసం మీ సేవా సెంటర్ లో దరఖాస్తు చేసుకున్న వారికి నేరుగా పింఛన్లు మంజూరైనట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించకపోవడంతో అనర్హులు కూడా ఆసర పథకం కిందా పింఛన్లు పొందుతున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి అర్హులకు పింఛన్లు అందేలా కృషి చేయాలని అర్హులు అధికారులను కోరుతున్నారు.



## చీఫ్ ప్లానింగ్ అధికారి (ఇంచార్జ్)గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.యోగానంద్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 4 (ప్రభాత ఉదయం)జిల్లా నూతన చీఫ్ ప్లానింగ్ అధికారి (ఇంచార్జ్) గా బాధ్యతలు చేపట్టిన ఎస్.యోగానంద్. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన యోగానంద్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ప్రస్తుతం చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్గా ఉన్న లక్ష్మణ్ మే, 31వ తేదీన పదవీ విరమణ పొందిన నేపథ్యంలో ఆయన స్థానంలో ఎస్.యోగానంద్ నారాయణపేట జిల్లా అదనంగా పూర్తి బాధ్యతలు అప్పగించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

శంషాబాద్, జూన్ 4 (ప్రభాత ఉదయం):అమీర్ పేట పద్మావతి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించిన వడ్డమోని నరేష్, సంధ్యల వివాహ వేడుకకు పలువురు కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ శంషాబాద్ మండల అధ్యక్షుడు, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ సభ్యుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ"వివాహ బంధం అనేది జీవితంలో అత్యంత పవిత్రమైనది. నరేష్, సంధ్యలు పరస్పర ప్రేమతో, సౌహార్దంతో జీవించి, ఆనందంగా కుటుంబాన్ని నడిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఇలాంటి శుభ ఘడియలో కార్మిక సంఘం తరపున పాల్గొనడం గర్వంగా ఉంది" అని అన్నారు. వివాహ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, కన్నా రాజు, శ్రీను చారి తదితరులు పాల్గొని వధూవరులకు అభినందనలు తెలిపారు. వధూవరులు తమ వివాహ వేడుకలో పాల్గొన్న అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్ద ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత





**ఇథనాల్ ఫ్యాక్టరీ మాకొద్దంటూ గ్రామస్తుల ఆందోళన.**

**శివంగులై కదం తొక్కిన 10 గ్రామాల మహిళలు.**

**కంపెనీ కూలీలను రాళ్లతో తరిమిన రైతులు**

**పలువాహనాలకు , టెంట్లకు నిప్పు**

అలంపూర్ నియోజకవర్గం జూన్ 4(ప్రభాత ఉదయం) అలంపూర్ నియోజకవర్గం, రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామ సమీపాన ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ బుధవారం మండల పరిధిలోని 10 గ్రామాల ప్రజలు ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కంపెనీ ఏర్పాటు వల్ల కాలుష్యం జరుగుతుందని, పచ్చని పంట పొలాలు బీడు భూములుగా మారుతాయి అని గ్రామంలోని చిన్న ,పెద్ద ,అందరూ అనారోగ్యాల బారిన పడతారని గతంలో ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ..వ్యతిరేకంగా పోరాటాలు చేయగా కొన్ని రోజులపాటు వివాదం సద్దుమణిగింది. ఈరోజు తెల్లవారుజామున ఫ్యాక్టరీ నిర్మాణం కోసం గాయత్రీ కంపెనీ యాజమాన్యం.. కంటైనర్లతో పాటు జెసిబి మరియు పెద్ద ఎత్తున కార్మికులను పెద్ద ధన్వాడ గ్రామానికి తీసుకెళ్లడం జరిగింది. ఇది గమనించిన పెద్ద ధన్వాడ గ్రామ చుట్టుపక్కల 10 గ్రామాల కు చెందిన రైతులు ,మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తూ పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రాంతానికి చేరుకొని వారు వేసుకున్న గుడారాలను పీకేసి, సామాగ్రిని ధ్వంసం చేశారు . కంపెనీల వారు తీసుకొచ్చిన కూలీలను రాళ్లతో తరిమి కొట్టారు. ఈ క్రమంలో పెద్ద ధన్వాడలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేశారు .పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో ఇథనాల్ కంపెనీ నిర్మాణ పనులను రద్దు చేసే వరకు మేము ఈ పోరాటం చేస్తూనే ఉంటామని ఈ సందర్భంగా 10 గ్రామాల ప్రజలు హెచ్చరించారు.

# నూతన విత్తన చట్టం-2025 త్వరలో అమలులోకి వచ్చేలా చర్యలు





గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 4 (ప్రభాత ఉదయం)నూతన విత్తన చట్టం%-%2025 రూపకల్పనలో ప్రజల సూచనలు తీసుకొని,త్వరలో అమలులోకి వచ్చేలా చర్యలు చేపడతామని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు.బుధవారం ఐడీఓసీ మీటింగ్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుతం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నూతన విత్తన చట్టం-2025"ముసాయిదా తయారికై ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు,జోగులంబ గద్వాల్ జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ ఆర్గనైజర్స్, విత్తన కంపని ప్రతినిధులు, డీలర్లు,రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్టంలో ప్రస్తుతం ఉన్న విత్తన చట్టం వల్ల విత్తనోత్పత్తి చేస్తున్న రైతులు, పంటలు సాగుచేస్తున్న రైతులు నష్టపోతున్న తీరును, దీన్ని నివారించాల్సిన అవసరాన్ని కమిటీ సభ్యులు సభ ముందు ఉంచారు. దీనిలో భాగంగా కంపెనీ ప్రతినిధులు, డీలర్లు,రైతులు తమ అభిప్రాయాలను తెలిపారు. విత్తనోత్పత్తి చేస్తున్న రైతులకు తగిన గిట్టుబాయి ధర చెల్లిస్తే ఈ నాణ్యత ప్రమాణాలు పాటించవచ్చుని తెలిపారు. ఆర్గనైజర్ల వ్యవస్తను చట్ట బద్దం చేయాలని,రైతులతో పండిస్తున్న వారికి కనీస విద్యార్హతలను పెట్టాలని, వారికి లైసెన్సు ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. విత్తనోత్పత్తి చేస్తున్న ప్రతి రైతు వివరాలు (ఆర్గనైజర్ల ద్వారా/కంపెనీల ద్వారా వ్యవసాయ శాఖ ద్వారా రెజిష్టరు చేసుకోవాలని, నష్టం జరిగినప్పుడు ఈ వివరాలను రైతులకు సాయపడేలా ఉపయోగించాలన్నారు. మన రాష్ట్రంలో ఎక్కువగా అమ్మబడుతున్న ట్రూత్ ఫుల్ విత్తనాలకు బదులు సర్టిఫైడ్ సీడ్ ను రైతులకు అందుబాటులోనికి తీసుకురావాలని అన్నారు. ఆడ,మగ పంటల ఉత్పత్తిలో / సాగులో రైతులు నష్టపోకుండా 'ప్రతి' సాగును వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అగ్రిమెంటు చేసుకోవాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న చట్టంలోని శిక్షలను పెంచుతూ కఠినంగా ఉత్పత్తిదారులు,కంపెనీ,డీలర్లుకు అలాగే ఆర్గనైజర్లకు కూడా వర్తించేలా చేయాలన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని ఈ విత్తన చట్ట ముసాయిదా కమిటీని ఏర్పాటు చేయడంతో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.అందరి సూచనలు, సలహాలు కమిటీ పరిగణలోనికి తీసుకొని విత్తన చట్టం ఏర్పాటుకావడంలో కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డి. నర్సింహారెడ్డి, కె.శివప్రసాద్ (%ణాూ%, సంగారెడ్డి), యామ్.వి. నాగేశ్ కుమార్ ( డైరెక్టర్ సీడ్స్, పీజేటియు,అనిత డీడీఏ (సిడి.ఏ.హైదరాబాద్) , రామంగానేయులు,( ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,సెంటర్ సస్టేనబుల్ అగ్రికల్చర్ ),జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ ఏడిఏలు,ఏఓలు,విత్తన కంపెనీ ప్రతినిధులు,డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు సుందరీకరణకు కట్టుబడి ఉన్నాము: ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



వరంగల్ జూన్ 4, (ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ నగరంలోని ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారి ఆలయం సమీపంలో ఉన్న భద్రకాళి చెరువు సమాగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసే బాధ్యత తమదే అని నాయనీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం భద్రకాళి అమ్మవారి ని దర్శనం చేసుకుని చెరువుసుందరీకరణ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేశాను ఆయన అధికారులకు సూచనలు చేశారు.






సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య జన్మదినం సందర్భంగా బుధవారం రాత్రి 12 గంటలకు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె సుందర్ పాల్, ఉపాధ్యక్షులు రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్, కమిటీ సభ్యులు రెవరెండ్ పాల్ దేవరాజ్, సభ్యులు రెవరెండ్ బట్టు శ్రీకాంత్ లు







## వరంగల్ జిల్లాలో కరోనా కేసులు లేవు: డి ఎం అండ్ హెచ్ ఓ

వరంగల్ జూన్ 4, (ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి కరోనా కేసులు నమోదు కాలేదని వరంగల్ డి ఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు తెలిపారు. జిల్లాలో కరోనా కేసులు నమోదయ్యాయని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశానుసారం జిల్లాలో కరోనా నియంత్రణ కోసం వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని తెలిపారు .ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.



## ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది

**మంత్రి కొండా సురేఖ**

వరంగల్ జూన్ 4 ,(ప్రభాత ఉదయం బ్యూరో): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ నగరం లోని భద్రకాళి దేవాలయం ఆవరణలో సాంగ వేద ఆగమ సంస్కృత విద్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, దేవాదాయ శాఖ అధికారులు స్థానిక ప్రజాపతినిధులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608